హి. ముందుగా భూమి రెండు మూడు చాళ్లు దున్నిన తరువాత, దమ్ముచేస్తారు. అదినరకే విత్తులు ఆకుమడిలో ఆకుపోస్తారు. (1)

ఇ. ఆ ఆకు ఎదిగిన తరువాత ఏమి చేస్తారు?

హి. ఆ ఆకు తీసుకొనివచ్చి, ఈ దమ్ము చేసిన మడిలో ఊడుస్తారు.

ఇ. ఊడ్చడము అనగా ఏమిటి? (Para. 665)

హి. ఆకు తీసుకొనివచ్చి, దమ్ము చేసిన మళ్లలో నాటడము.

ఇ. నాటినతరువాత, ఆ మొక్కలకు నీళ్లు అక్కర లేదా? (Para 436.)

హి. అయ్యో, నీళ్లు లేకుంటే ఎట్లా! మళ్లలో నీళ్లు తియ్యకుండా ఉండవలెను. (Paras. 520, 506.)

ఇ. విస్తారము నీళ్లు ఉంటే, ఆ మొక్కలు కుళ్లిపోవా? (Para. 323)

హి. పోవండి. వరి మళ్లకు ఎంత నీరు ఉంటే, అంత మంచిది. (Para. 103.)

ఇ. ఉలవచేలు మొదలయిన తక్కిన చేలకు నీళ్లు అక్కరలేదా? (Para. 138.)

హి. ఉలవ మొదలయినవి పైర పంటలో చేరినవి గనుక నీళ్లు బొత్తిగా అక్కర లేదండి. (Para. 542.)

ఇ. పైర పంట అనగా అర్థమేమి? (Para. 665.)

హి. పైర గాలివల్ల పండే పంట. (Para. 535)

ఇ. ఆ పంటలో చేరిన వాటి పేళ్లేమి? (Para. 131.)

హి. ఉలవలు, శనగలు, పెసలు, కందులు, గోధుమలు మొదలయినవి.

ఇ. తరువాత ఆ వరి యేమి చేస్తారు? (Para. 103)

హి. బాగా పండిన తరువాత, కోయించి, కుప్ప వేస్తారు.

ఇ. ఎట్లా కోస్తారు, కత్తులతోనా? [Para. 299 (2).]

హి. కాదండి. కొడవళ్లతో కోస్తారండి. కోసి, అంతా ఒక చోట కుప్ప వేస్తారు. (Paras. 304, 130, 141)

ఇ. కుప్ప వేసి, ఎన్ని రోజులు ఉంచుతారు?

హి. సుమారు మూడు నాలుగు మాసములు ఉంచి, తరువాత నూరుస్తారు.

ఇ. నూర్చడము అనగా నాకు బొత్తిగా తెలియలేదు. అది యేమిటో చెప్పండి. (Paras. 612, 613.)

హి. ఆ కుప్ప పడగొట్టి, ఆ యెండిన వరి అంతా పశువులచేత తొక్కిస్తారు. (Paras. 334, 477 (1.)

ఇ. పశువులు తొక్కిన తరువాత, వడ్లు ఏలాగున ఉంటవి?

హి. వడ్లు అన్నీ అడుగున ఉంటవి. గడ్డి పైకి వస్తుంది. తరువాత ఆ గడ్డి తీసివేస్తారు.

ఇ. తరువాత ఏమి చేస్తారు?

హి. సర్కారు మనుష్యులు వచ్చి, కయిలు చేయిస్తారు, అనగా కొలిపిస్తారు.

ఇ. కొలిపించిన తరువాత, ఆ వడ్లు పొలములోనే ఉంచుతారా? (Para. 300.)

హి. లేదండి. ఇండ్లకు తీసుకొనిపోయి, కొందరు కొట్లో పోస్తారు. కొందరు పాతర వేస్తారు. పాతర వేయడము అనగా గోతిలో పోసి, పైన మన్ను పోయడము.

ఇ. పాతర వెయ్యడము ఎందుకు?

హి. వడ్లు పాతగిలడము కోసము వేస్తారు.

ఇ. పాతట్లో ఎన్ని మాసములదాకా ఉంచుతారు? (Para. 147.)

హి. సుమారు నాలుగు అయిదు మాసములు ఉంచుతారు.

ఇ. అట్లా ఉంచడమువల్ల వడ్లు చెడిపోవా? (Para. 323.)

హి. చెడిపోవండి. అవే పాత వడ్లు. పథ్యములకు కూడా పనికి వస్తవి.

ఇ. వడ్లు బియ్యము ఎట్లా చేస్తారో, చెప్పండి. (Paras. 612, 613.)

హి. వడ్లు ముందుగా ఎండపోసి, ఒక రోజు ఉంచి, మరునాడు (భూమి మీద వడ్ల గుంట అని ఒక గుంట ఉంటుంది) (2) దానిలో పోసి, నలుగురు ముగ్గురు స్త్రీలు రోకళ్లతో దంచుతారు.

ఇ. దంచిన తరువాత అవి తెల్లగా ఉంటవా?

హి. అవి తెల్లగా ఉండవండి. పొట్టంతా ఊడిపోయిన తరువాత వాటిని చేబియ్యమని అంటారు.

ఇ. తరువాత తెల్ల బియ్యము ఎట్లా చేస్తారు?

హి. చేబియ్యము తీసుకొనివచ్చి, కొయ్య రోట్లో పోసి, దంచిన తరువాత తెల్లగా ఉంటవి.

ఇ. వాటి పేరు ఏమంటారు?

హి. కొందరు దంగుడు బియ్యమంటారు, కొందరు తెల్లబియ్యమంటారు.

ఇ. చేబియ్యము దంచితే, పొట్టు వస్తుంది గదా, దాని పేరేమి? (Para. 681.)

హి. దాని పేరు తవుడు అంటారు.

ఇ. తవుడు ఏమి చేస్తారు?

హి. తవుడు కోళ్లకు పెట్టుతారు.

ఇ. తవుడు పాడి పశువులకు పెట్టకూడదా? (3.) (Para. 455.)

హి. ఉంటే, పెట్టవచ్చునండి. పెట్టితే, చాలా పాలు ఇస్తవి. (Para. 453.)

(B). ప్రయాణమును గురించిన సంభాషణ.

ఇ. మీరు కిందటి నెలలో గ్రామాంతరము వెళ్లవలెనని సెలవు పుచ్చుకొంటిరి గదా, ఎందాకా వెళ్లినారు? (4.) (Paras. 653, 681.)

హి. తూర్పున ఉండే పిఠాపురమనే గ్రామమునకు వెళ్లినాను. (Paras. 145,

ఇ. అక్కడికి ఏమి పనిమీద వెళ్లినారు? (654.)

హి. నాకు రెండో పెండ్లినిమిత్తము పిల్లను విచారించుకోవడమునకండి. (Paras. 304, 476.)

ఇ. ఆ పిల్లకు తల్లిదండ్రులు ఉన్నారా? (Para. 377.)

హి. తల్లిదండ్రులున్ను, ఇద్దరు అన్నలున్ను, ఇద్దరు అక్కలున్ను ఉన్నారండి.

ఇ. ఆ పిల్ల చక్కనిదా, కాదా? (Para. 385.)

హి. అంత చక్కనిదీ కాదు, అంత అనాకారీ కాదు, సాధారణముగా ఉన్నది.

ఇ. వారు ఓలి పుచ్చుకొంటారా, కన్యాదానము చేస్తారా?

హి. పూర్వమైతే కన్యాదానము చేసేవారే కాని ప్రస్తుతము పంటలు లేక, ఓలి పుచ్చుకొంటున్నారు. (Paras. 583, 407.)

ఇ. ఓలి పుచ్చుకోవడము పాపమా, పుణ్యమా? (Para. 383.)

హి. పాపమే కాని, పుణ్యము కాదండి.

ఇ. పాపమని తెలిసి ఉండిన్ని, వారు ఎందుకు పుచ్చుకొంటారు? (Para. 491.)

హి. వివాహము చేయడమునకు శక్తి లేక, పుచ్చుకోక విధి లేదు. (Para. 368.)

ఇ. శక్తి ఉన్నా, లేకపోయినా, పాపము చేయడము మంచిదా? (Para. 592.)

హి. పాపము చేయడము మంచిదని యెవరున్ను అనరు. (Para. 219.)

ఇ. గోవును చంపి, దాని మాంసము అమ్ముకొనే కసాయివానికి ఎంత పాపమో, కన్యావిక్రయము చేసేవాడికి అంత పాపమని మీ శాస్త్రములోనే చెప్పి ఉన్నది. (Paras. 531, 186, 560.)

హి. అవునండి, తెలిసి ఉండిన్ని, చేస్తున్నారు అని ఇదివరకే మీతో మనవి చేసి ఉన్నాను. (Paras. 491, 447.)

ఇ. ఇక ఈ సంగతి పోనివ్వండి. మీరు వెళ్లేటప్పుడు, పడవమీద వెళ్లినారా? (Para. 228)

హి. వెళ్లేటప్పుడు, పడవమీదనే వెళ్లినాను గాని, వచ్చేటప్పుడు, బండిమీద వచ్చినాను.

ఇ. బెజవాడనుంచి యేయే ఊళ్లు తగులుతవి? (Para. 199.)

హి. బెజవాడనుంచి యేలూరు, అక్కడినుంచి ధవళేశ్వరము, ధవళేశ్వరమునుంచి కాకినాడకు గాని, చామర్లకోటకు గాని, యెట్లా అనుకూలమైతే, అట్లా వెళ్లవచ్చును, అంతపర్యంతమున్ను పడవలు ఉన్నవి.

ఇ. ధవళేశ్వరపు ఆనకట్టమీద నడవగలరా? (Para. 460.)

హి. ఈ వేసవి కాలము నడవగలరు గాని వర్షాకాలము గోదావరి వస్తే, వల్లకాదు. (6.) (Para. 466.)

ఇ. బెజవాడ ఆనకట్ట గొప్పదా, ధవళేశ్వరపుది గొప్పదా? (Para. 203.)

హి. ఇదెక్కడ, అదెక్కడ, దీనికి దానికి చాలా భేదము ఉన్నది.

ఇ. గోదావరికి పాయలెన్ని? ఒకటేనా, లేక రెండు మూడు ఉన్నవా?

హి. గోదావరికి మూడు పాయలు ఉన్నవండి. (Para. 377)

ఇ. గోదావరిలో మొసళ్లు ఉంటవా? (Para. 306. 1)

హి. రాజమహేంద్రవరముదగ్గిర సాధారణముగా ఉండవు గాని ఇంకా అవతల ఉంటవి.

ఇ. మనుష్యులు సంచరించే స్థలమందు ఉండవా, యేమిటి? (Para. 535.)

హి. మడుగులలోనే కాని ఇతర స్థలములలో సాధారణముగా ఉండవు.

ఇ. మడుగు అనగా ఏమిటి? [(Para. 225.)

హి. ప్రవాహము లేకుండా చెరువువలె కదలకుండా ఉండే నీళ్లపేరు మడుగు.

ఇ. మొసలి బలముగల జంతువేనా? (Para. 301.)

హి. నీళ్లలో ఉన్నప్పుడు, ఏనుగనైనా లోపలికి లాగగలదు. గట్టుకు వస్తే, యెందుకును పనికిరాదు. కుక్క సహా దాన్ని చంపగలదు.

ఇ. నీళ్లలో దిగితే, మనుష్యులనుకూడా ఈడ్చుకొని పోతవా?

హి. మనుష్యులమీద మాత్రము వాటికి దయ ఉండునా? ఏమిటి! ఏది దొరికితే, అదే. (8)

ఇ. వాటిని మీరు ఇదివరకు ఎన్నడైనా చూచినారా? (Para 219.)

హి. చాలా మాట్లు చూచినాను.

ఇ. చచ్చినదాన్నా, బ్రతికినదాన్నా? (9)

హి. రెంటినీ కూడా చూచినాను.

ఇ. వాటిని ఎట్లా పట్టుకోగలరు? (Para. 460.)

హి. వలలు వేసి, పట్టుకోగలరని తోస్తుంది. (Paras. 616, 441.)

(C.) ఇంటి మరమ్మతు చేయించడమునుగురించిన సంభాషణ.

హి. ఈ ఇల్లు ఎవరిది? (Para. 425.)

ఇ. ఒక లింగధారిది. ఆయన పేరు రామలింగము. (Para. 383.)

హి. ఇది తమరు కొన్నారా? లేక అద్దెకు ఉన్నారా? (Para. 181.)

ఇ. ఇదివరకు అద్దెకు ఉన్నాము గాని ఇప్పుడు కొన్నాను. (Para. 273.)

హి. ఇది చాలా పాత ఇల్లుగదా, మరమ్మతు చేయిస్తారా? (Para. 681.)

ఇ. కొన్ని రోజులు పోయినతరువాత, మరమ్మతు చేయిస్తాను. సున్నము పుట్టి యెట్లా ఇస్తారు?

హి. మునుపు అయిదు రూపాయిలకు ఇచ్చేవారు గాని ఇప్పుడు పది రూపాయిలకు తక్కువ ఇవ్వరు. (Paras. 536, 110.)

ఇ. ఎక్కడనుంచి తీసుకొని వస్తారు?

హి. పెద్దపట్ణమునుంచి.

ఇ. పెద్దపట్ణము ఇక్కడికి ఎంత దూరము? (Para. 326)

హి. ఆరు కోసులండి.

ఇ. సున్నము అక్కడినుంచి ఎట్లా వస్తుంది?

హి. కాశి మేస్త్రితో చెప్పితే, తెప్పిస్తాడు.

ఇ. ముగ్గపోసినది తెస్తారా, గుల్ల తెస్తారా? (10) (Para. 542.)

హి. గుల్ల తెచ్చి, ఇక్కడనే ముగ్గపోసి, కొలిచి, ఒప్పగిస్తారు.

ఇ. తరువాత అది ఏమి చెయ్యవలెను? (Para. 454.)

హి. దానిలో ఇసుక పోసి, కలిపి, బెల్లపునీళ్లు కూడా పోసి, దిమ్మవేయించవలెను. (11.) (Para. 494.)

ఇ. ఆప్రకారము ఎంత కాలము ఉంచవలెను?

హి. కొందరు, పని తొందరకొద్దీ, త్వరగా తీయిస్తారు గాని యెంత ఊరితే, అంత మంచిది.

ఇ. అది ఎట్లా ఊరుతుంది, ఎండిపోదా?

హి. ఎండిపోకుండా దానిలో మంచి నీళ్లు పోస్తూ ఉండవలెను. (Para. 513)

ఇ. ఆ సున్నము మెత్తగా ఉండదే, దానితో పని యెట్లా చేస్తారు?

హి. ఆమట్టున ఉండగా చెయ్యరండి, ఆడవాళ్లచేత మెత్తగా దంపిస్తారు.

ఇ. కాశిపనివాండ్లు ఆ సున్నము గోడమీద వేటితో పని చేస్తారు? (*Vizag.* తాపిపనివాండ్లు.) (Para. 202.)

హి. తాపీలు అని ఉన్నవి, చూచినారా? వాటితో.

ఇ. ఈ పని యావత్తున్ను గుత్తకు ఇస్తే, మంచిదా? రోజు కూలికి చేయిస్తే, మంచిదా? (Para. 519.)

హి. గుత్తకు ఇస్తే, బాగా చెయ్యరండి. రోజుకూలికి చేయిస్తే, మంచిది.

ఇ. రోజుకూలికి చేయిస్తే, ఆలస్యము చేస్తారే. అది యెట్లా?

హి. అందుకు ఒక మనిషి దగ్గిర ఉండి, తొందర చేస్తూ ఉండవలెను.

ఇ. తొందరచేస్తే మాత్రము త్వరగా చేస్తారా?

హి. బొత్తిగా ఊరుకొని ఉండడముకంటె తొందర చేస్తూ ఉంటే, కొంచెము నయము.

ఇ. చెక్క సున్నము చేయిస్తే, ప్రశస్తమా? దర్జు చేయిస్తే, ప్రశస్తమా? (12.)
హి. దర్జు త్వరగా రాలిపోతుంది. చెక్క సున్నమయితే, చాలా కాలము ఉంటుంది.
ఇ. చెక్క సున్నము చేయిస్తే, సున్నము చాలా కావలెనని తోస్తుంది.
హి. అవునండి. పిండి కొద్దీ రొట్టె—అని మాలో ఒక సామెతె ఉన్నది. మీరు విన్నారా? (Paras 649, 272)
ఇ. ఇదివరకు నేను వినలేదు. దానికి అర్థమేమి?
హి. ఎంత పిండి పెట్టితే, అంత రొట్టె అవుతుందని తాత్పర్యము గనుక ఎంత సున్నము పెట్టి చేయిస్తే, అంత గట్టిగా ఉంటుంది.

(D) బడినిగురించిన సంభాషణ.

హి. ఈ బడికి మీరు సెలవు ఎప్పుడు ఇస్తారు?
ఇ. బహిరంగ పరీక్ష అయినతరువాత. (Para. 321)
హి. బహిరంగ పరీక్ష యెప్పుడు చేస్తారు?
ఇ. ఇంకా నిశ్చయము లేదు; అయితే వచ్చే వారములో కావచ్చును.
హి. ఇప్పుడు సెలవు ఇచ్చి, మళ్లీ యెన్ని రోజులలో బడి పెట్టుతారు?
ఇ. నెల రోజులలో.
హి. పరీక్షించి, పిల్లలకు ఏమయినా బహుమానములు ఇచ్చేది కద్దా?
ఇ. ఇచ్చేది కద్దు. (Paras. 433, 537.)
హి. ఎవరెవరికి ఏయే ప్రకారముగా ఇస్తారు? (13.) (Para 199)
ఇ. విద్యలో వారివారి శక్తినిపట్టి ఇస్తాను గాని ముందు నిర్ణయించడమునకు వల్లకాదు. (Paras. 199, 466.)
హి. ఇందులో ఏమయినా పక్షపాతము ఉంటుందా? మీకు అందరు సమానులేనా? (Para. 219.)
ఇ. పిల్లలందరియందున్ను నాకు ఒకటే తాత్పర్యము. పక్షపాతము లేదు. అయితే ఎవరెవరికి ఏది ప్రాప్తమో, అది వారికి దొరుకుతుంది. (Paras. 377, 441.)
హి. ఈ పరీక్షకు పెద్ద మనుష్యులను ఎవరినయినా పిలవడము కద్దా? (Para. 433.)
ఇ. తగినవారికి కొందరికి చీట్లు వ్రాయిస్తాను. వారికి ఇష్టమయితే వస్తారు.
హి. వచ్చినవారు పిల్లలను పరీక్షిస్తారా? ఊరికే కూర్చుంటారా?
ఇ. తగినవారు కొందరు పరీక్ష చేస్తారు. తక్కినవారందరూ వింటారు.

హి. సంవత్సరానికి ఎన్నిసార్లు చేస్తారు?

ఇ. ఆరేసి మాసములకు ఒకసారి-చొప్పున రెండుసార్లు చేస్తారు. (Para. 678.)

హి. ఈ పద్ధతి ఈ దేశములోనేనా, సీమ దేశములో కూడా ఉన్నదా? (14.)

ఇ. మొదట మా దేశములోనే యేర్పడ్డది; దాన్ని పట్టి, ఇక్కడ కూడా చేస్తున్నారు. (Para. 511)

హి. మీ దేశములో పురుషులకున్ను స్త్రీలకున్ను బడి ఒకటేనా, లేక ప్రత్యేకముగా బళ్లు ఉన్నవా?

ఇ. మా దేశములో వారికీ వీరికీ బళ్లు వేరుగా ఉంటవే కాని కలిసి ఉండవు.

హి. ఈ దేశములో అట్లా కాదండి. ఆడపిల్లలు చదువుకొనే పక్షమందు, అందరికీ బడి ఒకటే. (Para. 571.)

ఇ. మీలో స్త్రీలు చదువుకొనే వాడుకే లేదని విన్నాను. బడితో ఏమి పని?

హి. అట్లా కాదండి. కొందరు ఆడపిల్లలకు విద్య చెప్పిస్తారు. అయితే తరుచుగా అందరున్ను చెప్పించరు, ఎక్కడో ఒకానొకరు చెప్పిస్తారు. స్త్రీలకు విద్య వచ్చి యేమి లాభమనిన్ని—విద్య వచ్చినట్టయితే, పెనిమిట్లయందు భక్తి శ్రద్ధలు ఉండవనిన్ని, సాధారణముగా చెప్పించరు. (Paras 503, 651.)

ఇ. అన్నిటికంటె ఈ మాట బాగా ఉన్నది. (15.) విద్య వస్తే, యుక్తాయుక్తములు తెలుస్తవి గాని, విద్య రాకపోతే, యుక్తాయుక్తములు ఎట్లా తెలుస్తవి?

హి. యుక్తాయుక్త జ్ఞానము కొందరికి, విద్య వచ్చినప్పటికిన్ని, లేదండి. అయితే వాండ్లవాండ్ల స్వభావమువల్ల కలుగుతుంది. (Para. 199.)

(E.) రామయ్యకున్ను సుబ్బయ్యకున్ను వివాహమునుగురించి జరిగిన సంభాషణ.

రా. తలుపు తీయండి.

సు. ఎవరు వారు?

రా. నేను రామయ్యనండి, (Paras. 293, 304.)

సు. లోపలికి రండి. ఎందుకు వచ్చినారు? ఏమి కావలెను? (Para. 437.)

రా. మీ గుర్రముతో కొంస్త పని వచ్చినది. దయ చెయ్యగలరా? (16.)

సు. ఎందుకు? ఏమి పని?

రా. వివాహమునిమిత్తము బందరుదాకా వెళ్లవలసి ఉన్నది. (Para. 435.)

సు. ఎవరి వివాహము?

రా. నా కుమారునిది. (Para. 202.)

సు. ఎవరి చిన్నదాన్ని ఇస్తారు? (Para. 425.)

రా. రామస్వామి కుమార్తెను (ఇస్తారు is understood.)

సు. ఎన్నేళ్ల చిన్నది? (17.)

రా. అయిదేళ్లది.

సు. లగ్నము ఎప్పుడు?

రా. ఇంకా వారికీ మాకూ మాటలు కుదరలేదు. (Para. 217, *end.*)

సు. మీకు వారికి ఏమయినా బంధుత్వము కలదా? (Para. 432.)

రా. లేదు గాని వారు సాంప్రదాయకులే. (Para. 383.)

సు. ఎందుచేత ఇంకా ఆటంకము?

రా. ఆటంకము లేదు గాని సొమ్మునుగురించి మాటలు కుదరలేదు.

సు. ఎంత సొమ్ము అడిగినారు?

రా. నలభై వరహాలమట్టుకు పెట్టుమన్నారు. (Para. 63.)

సు. ఇదిగాక ఇంకా ఏమయినా అడిగినారా?

రా. లేదు. వారు అట్లా అడిగేవారు కారు. (Para. 535.)

సు. అయితే ఏమీ అభ్యంతరము లేదే.

రా. వాస్తవమే గాని వారి తాత్పర్యము ఏమో బాగా తెలియలేదు.

సు. ఒకవేళ మీకు వారికి మాటలు కుదిరితే, పెండ్లి కుమారునికి ఏమయినా కట్నము ఇత్తురా?

రా. కలిగి ఉంటే, ఇచ్చేవారే కాని, పాపము! చాలా పేదరికములో ఉన్నారు. (18.) (Para. 229.)

సు. ఎందుచేత?

రా. ఈ సంవత్సరము వారికి బొత్తిగా పంట లేదు. (Para. 377.)

సు. ఎంత లేకపోయినా, అల్లునికి పోగులు ఉంగరాలైనా పెట్టరా? (19.)

రా. మానుపానికి తిరుగుతున్నారే గాని (పాపము!) వారికి ఏమీ లేదు (20.) (Para. 119.)

సు. అయితే పెండ్లి అయినా కొస్త బాగా చేతురా?

రా. కలిగినదానిలో బాగా చెయ్యవలెననే బుద్ధికలవారే. (Para. 655.)

సు. అయితే నా బుద్ధికి, విచారించగా, వారు యోగ్యులే అని తోస్తుంది.

రా. ఈ సంబంధము కుదిరితే, అన్ని విధాల బాగానే ఉండును. (Para. 142.)

సు. మీ ప్రాప్తము ఎట్లా ఉండునో గాని, సంగతి చూడగా, కుదిరే టట్టుగానే ఉన్నది. (21.)

రా. మీా బుద్ధికి రూఢిగా కుదిరేటట్టు తోస్తుందా?
సు. అవును గాని, తొందరపడితే కార్యము కాదు.
రా. తొందర పడకుండా నేను ఏమి చేసేది? (Para. 550.)
సు. కొన్నాళ్లపర్యంతము ఊరుకొండి. వారు వచ్చే రాకడ యేమో చూ తాము. (Para. 612.)

(F.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖమునకు. (22.)

తమ మునిషీ రామయ్య అనేక సలాములు. (Para 165.)

ఇచ్చట రాజమహేంద్రవరములో క్షేమము. అచ్చట తమయొక్క యోగక్షేమములు వ్రాయించి దయచేయించగల కర్తలు. (23.)

తరువాత తమరు (Para. 181.) ఇక్కడినుంచి సరస్వతీపురమునకు వెళ్లిన తరువాత, నేనున్ను వెంటనే బయలుదేరవలెనని ప్రయత్నము చేస్తూ ఉండగా, (Para. 653.) నాకు జ్వరము కనుపించినందున అయిదు లంకణములుచేసి, చాలా బాధ పడ్డాను. ప్రస్తుతము నాకు నిమ్మళముగా ఉన్నది, అయితే మిక్కిలీ బలహీనముగా ఉన్నందున, నడిచి రావడమునకు చాలా ప్రయాసగా ఉండేటట్టు కనుపడుతున్నది. కాబట్టి ఇంకా ఒక వారము రోజులు పోయినతరువాత బయిలుదేరి, తమ దర్శనమునకు వచ్చి, తమవద్ద సెలవు పుచ్చుకొని, దక్షిణదేశమునకు వెళ్లవలెనని తలంచుకొని ఉన్నాను.

ఇదిన్ని గాక నా వివాహము చేసుకోవడమునకు సొమ్ము ఇంకా ఎక్కడనున్ను అనుకూలపడలేదు. ఇంతకున్ను స్వామి కృప యేలాగున ఉన్నదో తెలియదు. "శ్రేయాంసి బహు విఘ్నాని" (24) అనే న్యాయముచేత మంచికార్యములు ఎప్పుడున్ను అనేక విఘ్నములు కలిగి ఉంటవి. అందువల్ల నేను ఉద్దేశించుకొన్న కార్యముకు అనేక ఇబ్బందులు సంభవిస్తున్నవి. ఈ కార్యము ఏలాగున నెరవేరునో, తెలియదు. (Para. 612.) తమరు నాకు ముఖ్యప్రాపకులయినందున ఈ కార్యము నెరవేరే సాధనము తమ చిత్తమునందు ఆలోచింతురని నమ్ముతున్నాను. నాకు ముఖ్యప్రాపకులున్ను నాయందు దయగలవారున్ను అయిన తమరే అనాదరణచేస్తే, అన్యులు బొత్తిగానే ఆదరించరనే సంగతి తమ చిత్తమునకు విశదమయి ఉన్నందున, విస్తరించి వ్రాయచాలను (25.) గనుక నాయందు పరిపూర్ణానుగ్రహము ఉంచి, సంరక్షించవలెనని మిక్కిలీ కోరుతున్నాను. మహారాజశ్రీ దొరసానిగారికి నేను

అనేక సలాములు చేసినానని సెలవు ఇవ్వవలెనని కోరుతున్నాను. సుబ్బారాయుడుగారిని చాలాచాలా అడిగినానని (26.) సెలవు ఇవ్వవలెను. తిరిగీ తమయొక్క అనుగ్రహ సహితమయిన పత్రిక (27.) దయచేసి పంపిస్తే, చాలా సంతోషిస్తాను. చిత్తగించవలెను.

(G.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖానకు.

తమ మునిషీ రామయ్య అనేక సలాములు చేసి, వ్రాసుకొన్న మనవి.

ఇచ్చట క్షేమము. అచ్చట తమ యోగక్షేమములు వ్రాయించి పంపిస్తూ రావలెనని కోరుతున్నాను. (Para. 500.)

తరువాత డి. ౧౨ డిసెంబరు తాకీఖున (28.) తమరు వ్రాయించిన ఉత్తరము అంది (Para. 502.) అందుల సంగతులు గ్రహించినాను. తమరు ఇక్కడినుంచి బయిలుదేరి, పడవ యెక్కి, మరునాడు సరస్వతీపురమునకు రెండు గంటలకు ప్రవేశించినట్టున్ను, అక్కడ ఎండలో తిరిగినందున చాలా తలనొప్పి వచ్చినట్టున్ను వ్రాయించినారు. (Para. 647.) ఆ సంగతి విని చాలా విచారపడినాను. తమరు తమ శరీరసౌఖ్య విషయమై మిక్కిలీ జాగ్రతగా ఉండవలెను. లేకపోతే, చాలా శ్రమ సంభవించుననే సంగతి తమ చిత్తమునకే విశదమయి ఉన్నది గనుక మిక్కిలీ జాగ్రతగా ఉందురని నమ్ముతున్నాను.

తమకు పుత్రసంతానము కలిగినట్టు విని, నాకు చాలా సంతోషము అయినది. అయితే తమ కుమారుని భారసాల (అనగా నామకరణోత్సవము) (29.) చూడడమునకు నాకు మిక్కిలీ అపేక్ష కలిగి ఉన్నందున, నా కోరికె సఫలము చేసుటకు దైవమును ప్రార్థన చేస్తూ ఉన్నాను. (Para. 443.)

నా వివాహమునుగురించి యెన్ని విధముల ప్రయత్నము చేసినా, సొమ్ము అనుకూలపడని హేతువుచేత కాకినాడ ప్రయాణముకు అభ్యంతరము సంభవించినందున, ప్రస్తుతము మానుకోవడానకు కారణమయినది. సరస్వతీపురమునకు వచ్చి, తమ దర్శనము చేతామంటే, ఇంకా జ్వరము వస్తూ ఉన్నందున, నడిచి రావడమునకు బొత్తిగా శక్తి లేకుండా, చాలా బలహీనముగా ఉన్నాను. నాయందు దైవానుగ్రహము లేకపోవడముచేత అనేక విధము

లుగా ఇబ్బంది కలిగి, శ్రమపడుతున్నాను. ముందు స్వామి యేమి చేయ బోతున్నాడో తెలియదు. (Para. 322)

తమరు ఇక్కడ లేకపోవడమువల్ల నాకు ఏమిన్ని తోచకుండా ఉన్నందున, చాతక పక్షులు వాననుగురించి యేప్రకారము ఎదురు చూస్తూ ఉండునో, నేనున్ను ఆ ప్రకారము తమ రాకడనుగురించి యెదురు చూస్తూ ఉన్నాను గనుక మీరు త్వరగా రావలెనని మిక్కిలీ కోరుతున్నాను.

తమరు నాయందు నిండా అనుగ్రహము ఉంచవలెనని ప్రార్థిస్తున్నాను. చిత్తగించవలెను.

(H.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖమునకు.

అడవి కొండయ్య నాకీన్ (30.) సరస్వతీపురము వ్రాసుకొన్న విన్నపములు.

నా అదృష్టముకొద్దీ, తమరున్ను, మహారాజశ్రీ చొంసానిగారున్ను మా ఊరికి షికారుగా విజయము చేసినప్పుడు (31.) నా తాలూకు తాటి ఆకు ఇల్లుకూడా చిత్తగించి, నేను పేదవాడనయిన (Para. 545.) సంగతి తమ చిత్త మునకు విశదపడ్డందున నా రెండో కుమారుడు సుబ్బయ్యకు తమరు ధర్మ చదువు చెప్పిస్తామనిన్ని, నా కుటుంబజీవనము నిమిత్తము నాకు ఏమయినా సహాయము చేయిస్తామనిన్ని సెలవు దయచేసినారు. (32.) తమ ప్రాపకమువల్ల నా కుటుంబజీవనము జరుపుకోవలెననే అపేక్షగలవాణ్ని అయి ఉన్నాను. Paras. 655, 393, 401.) నేను ఇప్పుడు నలుగురు కుమాళ్లు, ఒక కొమార్తె, తల్లి మొదలయిన పదిమందిని పోషించవలసి ఉన్నది. నాకు ఏమయినా దయ చేయిస్తామని సెలవు దయచేయించినారు గాని తమరు నన్నూ నా పిల్లలనూ ఏచొప్పున రక్షించతలచి, యేమి సహాయము చేయిస్తారో, తమ చిత్తవృత్తి నాకు తెలియలేదు. (Para. 612.)

నా కుమారుడు కొప్పాక గ్రామస్థుల ఇలాకాను బడిలో ఉండడము నాకు ఇష్టము లేదు. తమ బడిలో అతడు చెప్పతగినటువంటిన్ని తమ చిత్తము వచ్చినటువంటిన్ని తరగతికి (తమ దయ వచ్చినంత జీతము ఏర్పరచి) (33.) పంతులపని దయచేయించవలెను. లేదా, (34.) మా జీవనార్థమయి తమ చిత్తము వచ్చినంత సహాయముచేసి, ఇంకా రెండు సంవత్సరములు తమరు విద్య చెప్పించి, అధిక జీతముకు అర్హుణ్నిగా చేయించవలెను. (Para. 115.)

నా పెద్ద చిన్నవాని వివాహము చేసుకొని, గృహప్రవేశమయిన దినమందే (35.) మా ఇంట్లో దొంగలు కన్నము వేసి, యావత్తు సొమ్ము, ఇరు వందల రూపాయలపర్యంతము, దోచుకొనిపోయినారు. అందుచేత చాలా ఋణగ్రస్తుణ్ణి అయి, అన్నపానములకు జరగక, బహు శ్రమలో ఉన్నాను. నాయందు కరుణించి, నాకూ నా పిల్లలకూ తమరు ఏవిధముగానయినా జీవనాధారము కలుగచేసి, రక్షించవలెనని తమయొక్క ఘనమును వేడుకొంటున్నాను. వారము రోజులకు ఒక పర్యాయము తమ దర్శనము కోరి ఉన్నాను. దివ్యచిత్తానకు తేవలెను. (Para 119)

(K.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖానకు.

మీ శిష్యుడయిన కొప్పాక సుబ్బయ్య అనేక సలాములు చేసి, వ్రాసుకొన్న మనవి యేమంటే.

ఈ మధ్య తమ పేర ఉత్తరముద్వారా ఒక మనవి వ్రాసుకొని ఉన్నాను. అది చిత్తగించే ఉందురు. (Para. 446) కొన్ని రోజులకిందట ఇక్కడ నేను పని చూచే బడికి శీతకాలపు సెలవు ఇచ్చినప్పుడు, తమ దర్శనము చేయవలెనని రాజమహేంద్రవరముదాకా వచ్చేవరకు (Para. 598,) తమరు ఆ లోగానే సకుటుంబముగా రాజమహేంద్రవరముకు వచ్చినట్టున్ను, అచ్చట కొన్ని రోజులు ఉండి, తరువాత గుంటూరుకు దయచేసినట్టున్ను (36.) తెలిసి, తిరిగీ ఇంటికి వెళ్లిపోయినాను. ఇప్పుడు నా అన్నగారి ఉత్తరమువల్ల తమరు తిరిగీ నరసాపురముకు వచ్చినట్టు తెలిసినందున, తిరిగీ ఈ ఉత్తరము వ్రాసుకోవడమైనది. తమ దర్శనము చేసి చాలా దినములయినందున, (Para. 404.) సెలవయితే, వచ్చి, దర్శనము చేయవలెనని కోరికకలిగి ఉన్నాను. దివ్యచిత్తమునకు తేవలెను.

(L.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖమునకు.

తమ మునిషీ రంగాచార్యులు అనేక సలాములు చేసి, వ్రాసుకొన్న మనవి యేమంటే.

ఈ మధ్య బెంగుళూరునుంచి తమరు వ్రాయించిన ఉత్తరము అంది, అందుల సంగతులు గ్రహించినాను. తమకు బెంగుళూరు నీళ్లున్ను, గాలిన్ని మిక్కిలీ అనుకూలముగా ఉండడముచేత (Para. 475.) తమ శరీరములోనున్ను,

మహారాజశ్రీ దొరసానిగారి శరీరములోనున్ను మిక్కిలీ సౌఖ్యముగానున్నట్టు తమరు వ్రాయించిన ఉత్తరమువల్ల తెలిసి, చాలా సంతోషించినాను.

తమరు నాకు పది రోజులవరకు సెలవు దయచేసినట్టయితే, మా తండ్రిగారి తిథిప్రయోజనము వస్తున్నందున, గ్రామాంతరము వెళ్లి, ఆ ప్రయోజనము గడుపుకొని వస్తాను. ఎందుచేతనంటే, ఈ గ్రామములో మాకు అనుకూలమయిన బంధువులు ఎవరున్ను లేరు; కూరగాయలున్ను లేవు. ఇటువంటి ఇబ్బందులు చాలా కలిగి ఉన్నవి. అందువల్ల సెలవు దయచేసినట్టయితే, మా బంధువులు ఉన్న గ్రామమునకు వెళ్లి, తిథిప్రయోజనము నెరవేర్చుకొని, అతిశీఘ్రముగా వస్తాను.

తమరు వ్రాయుమన్న కథలపుస్తకము వ్రాసి, సిద్ధముగా ఉంచినాను. ఇక్కడ వర్షములు లేక (Para. 407) చేలన్ని యెండిపోయినవి. జొన్న మొదలయిన పయిరు దినుసులు మాత్రము బాగా ఉన్నవి. నువ్వుచేలు పురుగుపట్టి పోయినవి. ఈ సంవత్సరము ఎట్లాగూ కొంచెము క్షామముగా ఉండేటట్టు కనుపడుతున్నది. చిత్తగించవలెను.

(M.) మహారాజశ్రీ స్మిత్ దొరగారి సముఖమునకు.

సరస్వతీపురము గ్రామమునసఫు వ్రాసుకొన్న మనవి.

ఈ దినము తమరు వ్రాయించిన ఉత్తరము అంది, (Para. 502.) అందుల సంగతులు గ్రహించినాను. తమ బంగాళాదగ్గర పందిలి వేయించగలందులకు (Para. 595) ౧౦౦౦ తాటి ఆకున్ను (37.) రెండు మోపుల నారయున్ను పంపించినట్టయితే, అందుల ఖరీదు ఇస్తామని వ్రాయించినారు. ఆప్రకారము గమళ్లవానికి తాఖీదు వ్రాయించినాను. రెండు మూడు రోజులలో వస్తవి గనుక విశదమునిమిత్తము మనవి వ్రాసుకొన్నాను.

తమకు ఒక వడ్లపనివాడు కావలెనని (Para. 437.) వ్రాయించినారు. ఇప్పుడు వడ్లవాండ్లందరున్ను రోజుకు మనిషి ఒక్కంటికి (38.) ౧ రూపాయి ఇస్తేనేగాని (Para. 589) రామని సమ్మ్యాకట్టుకొని ఉన్నారు. ఆప్రకారము సెలవయితే, పంపిస్తాను.

ఏవేళప్పుడు వస్తే తమ దర్శనము చేయవచ్చునో, సెలవు దయచేయించ కోరుతున్నాను. (39.) చిత్తగించవలెను.

(O.) రెండో కథ.

ఒక పట్ణములో ఒక కోమటి తన కుమారుని పెండ్లికిగాను ఒక తురకవద్ద ఒక యేనుగను ఎరవుకు పుచ్చుకొని, పని జరుపుకొంటూ ఉండగా, (Para. 598.) ఒకనాడు దైవవశాత్తు ఆ యేనుగ మృతిపొందినది. తరువాత ఆ కోమటి తురకవద్దికి వెళ్లి—మీా యేనుగ చచ్చిపోయినది. దాని ఖరీదు నేను ఇస్తానని చెప్పగా, ఆయన సమ్మతించక, తన యేనుగే తనకు కావలెనని చెప్పెను. అంతట ఆ కోమటి—మీా యేనుగకంటె మంచి యేనుగనైనా కొని ఇస్తాను లేదా, నలుగురు (Para. 240.) చెప్పే ఖరీదుకంటె ఒక వంద రూపాయిలు ఎక్కువయినా ఇస్తాను అని అనేక విధముల బతిమాలినప్పటికీ, (42.) వినక తిరిగీ తన యేనుగే కావలెనని చెప్పెను.

అప్పుడు ఉభయవాదులు మర్యాద రామన్న అనే న్యాయాధికారివద్దికి వెళ్లి, ఈ సంగతి చెప్పుకోగా, ఆయనయున్ను (కోమటి చెప్పిన ప్రకారమే) ఏనుగనయినా ఖరీదునయినా పుచ్చుకోవలసినదని అనేక విధముల చెప్పినప్పటికీ, ఆ తురక వినకపోయినాడు. తుదకు న్యాయాధికారి ప్రాణము విసికి, రేపు రావలసినది, విచారిస్తాను అని చెప్పి, ఇద్దరిని పంపివేసి, కొంతసేపటికి రహస్యముగా కోమటిని తనవద్దికి పిలిపించుకొని, రేపటిదినము నీ ఇంటి తలవాకిట తలుపు ఓరవాకిలిచేసి, దాని వెనక కొన్ని పాతకుండలు దొంతర్లుగా పెట్టి ఉంచి, నేను నీకు కబురు పంపించేదాకా రావద్దని కొన్ని యుక్తులు చెప్పి పంపినాడు. (43.)

అతడు ఆ ప్రకారమే కొన్ని పాత కుండలు సంపాదించి, తలుపు వెనక ఏడు దొంతర్లుగా పెట్టి, కచ్చేరికి రాకుండా ఉండెను. మర్యాద రామన్న చెప్పిన కాలమునకు తురక హాజరయి, తన ఫిర్యాదు ఫయిసలు చెయ్యవలసినదని చెప్పుకోగా, ఆయన—కోమటి ఇంకా రాలేదా, అని కోపించి, నీవు వెళ్లి, వాణ్ని లాక్కుని రా అని తురకతో చెప్పినాడు. అంతట అతడు తన పక్షముగా తీర్పు చేస్తారనే సంతోషముతో ధూకుడుగా కోమటి ఇంటికి వెళ్లి, ఓరవాకిలిగా వేసి ఉన్న తలుపు తెరవగానే, దాని వెనక పెట్టి ఉన్న పాత కుండలు అన్ని పగిలిపోయినవి. అంతట కోమటి ఈ కుండలు పగిలిపోవడపు ధ్వని విని, వెలపలికి వచ్చి, నా కుండలు ఎందుకు పగలకొట్టినారు? అని అతనితో ఘరషణపడుతూ, మర్యాద రామన్నవద్దికి వెళ్లి, అయ్యా, నేను

అనేక తరములనుంచి దాచి ఉంచుకొన్న కుండలు ఈ తురక పగలకొట్టినాడు. అటువంటి కుండలు నేను ఇక సంపాదించుకోలేను అని మొరబెట్టుకొన్నాడు. అంతట తురక తాను పగలకొట్టినట్టు ఒప్పుకొని,—ఆ పాత కుండలకు బదులుగా కొత్త కుండలు కొని ఇస్తాను అని చెప్పగా, కోమటి సమ్మతించకపోయెను. అందుకు మర్యాదరామన్న కూడా కోమటితో చెప్పగా, అతడు వినకపోయెను గనుక తుదకు మర్యాదరామన్న—చచ్చిపోయిన యేనుగయున్ను పగిలిపోయిన కుండలున్ను ఇప్పించడము సాధ్యము కాని పని గనుక పగిలిపోయిన కుండలకున్నూ చచ్చిపోయిన యేనుగకున్నూ చెల్లు అని తీర్పుచేసెను.

(P.) మూడో కథ.

ఒక పట్ణములో ఒక రాజు గలడు. (Para. 432) అతడు—రాజులందరు పగలు కచ్చేరి చేసి, రాత్రిళ్లు నిద్రపోతున్నారు. మనమున్ను వారు చేసినట్టు చేస్తే, బాగా ఉండదని—తన మంత్రితో ఆలోచన చేసి, రాత్రిళ్లు కచ్చేరి చేసి, పగలు నిద్రపోదామని నిశ్చయించుకొన్నాడు. ఆప్రకారము—తన అధికారముకింద ఉండే ప్రజలందరు పగలంతా తలుపులు వేసుకొని, నిద్రపోయి, రాత్రిళ్లు భోజనము మొదలయిన పనులు చేసుకోవలసినదనిన్ని, బంట్రోతులు పగలు గస్తీ తిరగవలసినదనిన్ని, ఆజ్ఞాపించడమేకాకుండా, ఆప్రకారము జరిగించనివారిని శిక్షిస్తామని కూడా చెప్పెను. (44.)

ఈప్రకారము జరుగుతుండగా, ఒకనాడు ఒక దేశమునుంచి పగలు రెండు ఝాములప్పుడు (45), మిక్కిలీ ఆకలిగొని ఉన్న ఇద్దరు బ్రాహ్మణులు ఈ రాజు అధికారముకింద ఉండే ఒక గ్రామమునకు వచ్చి, ఇండ్ల తలుపులు అన్నీ వేసి ఉండడము చూచి, మిక్కిలీ ఆశ్చర్యపడి, నిండా ఆకలిగొని ఉండడముచేత ఒక తలుపు కొట్టి, ఇంటివారిని పిలిచినారు. ఇంతలో రాజు ఆజ్ఞాప్రకారము గస్తీ తిరుగుతున్న బంట్రోతులు, ఈ బ్రాహ్మణులు తలుపుకొట్టి పిలుస్తూ ఉన్న చోటికి వచ్చి, వీరు దొంగలు అని పట్టుకొని, రాజువద్దికి తీసుకొనిపోయి, ఈ వృత్తాంతమంతా చెప్పినారు. అంతట రాజు ఈ సంగతి తన మంత్రితో చెప్పగా, అతడు వీరిని ఉరితియ్యవలసి ఉంటుందని రాజుతో చెప్పినాడు. అప్పుడు రాజు—ఈ బ్రాహ్మణులనిద్దరిని పదిహేను రోజులలో ఉరి తీయిస్తాము. అంత పర్యంతము ఖయిదులో ఉంచవలసినదని బంట్రోతులకు సెలవిచ్చినాడు.

ఆప్రకారము వీరు ఉభయులు ఖయిదులో ఉంటూ, తమలో తాము పోట్లాడసాగిరి. కావలి ఉన్న బంట్రోతులు, ఎందుకు పోట్లాడుతారు అని అడిగితే, మా సంగతి మీకు ఎందుకని చెప్పి, దినదినము మిక్కిలీ విస్తారముగా

పోట్లాడుతూ ఉండిరి. (Para. 448) అందుకు బంట్రోతులు ఆశ్చర్యపడి, రాజుతో చెప్పినారు. ఆ రాజు ఈ బ్రాహ్మణులను పిలిపించి అడిగితే, వారు — మీరు ఎట్లాగూ మమ్మును ఉరితీయిస్తారుగదా, మా సంగతి మీకెందుకని చెప్పినారు.

అంతట రాజు మిక్కిలీ బలాత్కారముగా అడిగితే, చివరకు వారు ఏమి చెప్పినారంటే (Para. 659)—మేము ఒక కొండమీద అనేక సంవత్సరములు తపస్సు చేసినాము. అక్కడ ఉండే దేవత మాకు ప్రత్యక్షమై, మీరు ఒక దేశ మునకు వెళ్లుతారు. అక్కడ మిమ్మును ఇద్దరిని ఒక రాజు ఉరితీయిస్తాడు. అందులో ఉత్తరపు కొమ్మను ఉరితీయబడ్డవాడు (Para. 511.) యావద్భూమికి రాజు అవుతాడనిన్ని, దక్షిణపు కొమ్మను ఉరితీయబడ్డవాడు ప్రధాని అవుతాడ నిన్ని ఆ దేవత చెప్పినదన్నారు. అయితే నేను ముందు వచ్చినాను గనుక నేను ఉత్తరపు కొమ్మను ఉరిపడుతాను అని ఒకడున్ను, నేనే ముందు వచ్చి నాను గనుక ఉత్తరపు కొమ్మ ఉరి నాకే కావలెనని రెండోవాడున్ను, (పహా రాలో పోట్లాడినట్టుగానే) రాజు ఎదుటనున్ను తిరిగీ పోట్లాడనారంభించినారు.

ఈ సంగతి యావత్తూ రాజు చూచి,—మనము ఒక దేశమునకే రాజ్యము చేస్తున్నాము. వీరు యావద్భూమిని ఏలుతారని మనస్సులో చింతించి, ఈ సంగతి తన మంత్రితో ఆలోచించగా, అతడు — మనము ఏలుతున్న ఈ రాజ్యమును ఈ ఇద్దరు బ్రాహ్మణులకు ఇచ్చివేసి, వారికి బదులుగా మనము ఉరిపడితిమట్టాయెనా, (Para. 580) యావద్భూమిని ఏలుతామని రాజుతో ఆలోచన చెప్పినాడు. అందుకు ఆ రాజు సమ్మతించి, తన రాజ్యము ఆ బ్రాహ్మ ణులకు ఇచ్చివేసి, తాను ఉరిపెట్టుకొని చచ్చిపోయినాడు, కాబట్టి తెలివి తక్కు వచేత అత్యాశగలవారు ఈ రాజువలెనే చెడిపోదురు.

(R.) నాలుగో కథ.

ఒక గ్రామమందు ఒక ఇంట్లో తల్లి, తండ్రి, కొడుకు, కోడలు కాపురము ఉండిరి. వీరందరు చెవిటివాండ్లు. వీరిలో కొడుకు వ్యవసాయము చేయడానకు పొలము వెళ్లేటప్పుడు, ఒక వెల్ల గిత్తనున్ను ఒక కర్రి గిత్తనున్ను తోలుకొని పోయి, పొలము దున్నుకొంటూ ఉండెను.

ఇంతలో మార్గమున వెళ్లుతూ ఉండే ఒక జవాను—ఓయి సంసారీ, ఈ మార్గము ఎక్కడికి వెళ్లుతుందని, చేసంజ్ఞ చేసి అడుగగా, తనను గిత్తలను బేరము అడుగుతున్నాడని అనుకొని—ఈ వెల్ల గిత్త ముప్పై వరహాల ఖరీదు

అని చెప్పినాడు. తరువాత ఈ జవాను—నేను గిత్తలను గురించి అడగడము లేదు, మార్గమునుగురించి అడుగుతున్నానని చెప్పినాడు. అందుకు ఆ సంసారి —ఈ కరి గిత్తె ఇరువై వరహాలకు తక్కువ ఇచ్చేదిలేదు అని చెప్పినాడు. అంతట ఆ జవాను ఇతడు చెవిటివాడు అని గ్రహించి, తన మార్గమున తాను వెళ్లిపోయినాడు.

ఇంతలో రెండు ఝాముల ప్రొద్దు ఎక్కినందున, ఈ సంసారి భార్య అన్నము తీసుకొని వచ్చి, తన పెనిమిటికి పెట్టినది. భోజనము అయిన తరువాత వారిద్దరూ పొలములో కూర్చుండి, సంతోషముగా మాట్లాడుకొంటూ ఉన్నప్పుడు, పెనిమిటికి భార్యయందు మిక్కిలీ అనుగ్రహాము వచ్చి గిత్తలు అమ్ముడు పోయినపక్షముకు, ఈలావు బంగారపు ఖడ్డీలు చేయించి పెట్టుతానని తన చేతిలో ఉన్న ములకాల కర్ర చూపించినాడు. అంతట అతని భార్య తనను ములకాల కర్రతో కొట్టుతానన్నాడని అనుకొని, మిక్కిలీ కోపపడి ఈ సంగతి అత్తతో చెప్పుతానని చెప్పి, వెళ్లిపోయినది.

తరువాత ఆమె ఇంటికి వెళ్లి, వీధిలో కూర్చుండి గుగ్గిళ్లు తింటూ ఉన్న అత్తగారిని చూచి,—నేను ఎండలో కష్టపడి, నీ కొడుకుకు అన్నము తీసుకొని పోతే (Para. 587.) నన్ను కొట్టుతానన్నాడని మొరబెట్టుకొన్నది. అంతట అత్తగారు తాను తింటూ ఉన్న గుగ్గిళ్లనుగురించి కోడలు నిందిస్తూ ఉన్నది అని అనుకొని, మిక్కిలీ ఆగ్రహాచిత్తురాలై (46.)—నేను నా పెనిమిటి సంపాదించిన సొమ్ము తింటున్నానే గాని నీ అబ్బసొమ్ము తినడము లేదు అని చెప్పి, ఇంట్లోకి వెళ్లి, ఈ సంగతి తన పెనిమిటితో చెప్పినది. అంతట ఆయన తాను తింటూ ఉన్న గుగ్గిళ్లనుగురించి తన భార్య కోపముచేస్తూ ఉన్నదనుకొని, నీవు వెలపలికి వెళ్లేటప్పుడు (Para. 598.) నాకు పెట్టిన గుగ్గిళ్లేతప్ప, అంతకంటె ఎక్కువ నేను తీసుకొని తినడము లేదని చెప్పినాడు.

NOTES

(1) చాళ్లు literally means *furrows* In the Ceded Districts నారు is used instead of ఆకు. 'After having first ploughed the land two or three furrows, they wet plough it. Before doing so, they sow seeds for sprouts in a sprout bed,' *i.e.*, to be transplanted afterwards into the whole field.

(2) This sentence is in a parenthesis. For అని see para. 649.

(3) పాడి పశువులకు. *To milk-giving cattle.*

(4) గ్రామాంతరము from గ్రామము *a village,* అంతరము *difference.* Hence it means *another village.*

(5) పాపమని equals—అది (*i.e.*, ఓలి పుచ్చుకోవడము) పాపము అయి ఉన్నది అని.

(6) వస్తే. *If the freshes come down.*

(7) *Literally, Where is this? Where is that?* *i.e.*, the Dowlaishwaram anicut is so much larger, that there is no comparison.

(8) After అదే the words ఈడ్చుకొనిపోతవి are understood.

(9) చూచినారా is understood.

(10) గుల్ల *shells.* ముగ్గపోయుట *to slake lime.* Hence ముగ్గపోసినది means—*slaked lime.* Lit. *That* (*i.e.*, సున్నము) *which they have slaked.*

(11) దిమ్మవేయుట, *to put in heaps.*

(12) Is it better to plaster, or only to prick out the bricks with chunam?

(13) To whom and on what principle do you give the prizes?

(14) The more grammatically correct sentence would be—ఈ పద్ధతి ఈ దేశములోనే ఉన్నదా? లేక సీమ దేశములో కూడా ఉన్నదా?

(15) These words are ironical.

(16) *Lit.* A little work has come with your horse, *i.e.*, I want to have the use of your horse.

(17) A child of how many years? (ఏళ్లు from ఏడు *a year.*)

(18) పాపము is here an exclamation of sorrow. *Alas.*

(19) *Lit.* To whatever extent (it) may not be to them, *i.e.*, పంట యేమిన్నీ లేకపోయినప్పటికీ, although they have had no harvest. (591.)

(20) They live (in the manner they do) for the sake of respectability.

(21) ఉండునో. How your fate will be ((*I do not know*), but when I consider the matter, it seems as if it would be accomplished. *Lit.* It is that it will be accomplished.

(22) All these letters are addressed to *Mr. Smith.* సముఖమునకు means *to the presence,* and is more respectful than merely దొరగారికి.

(23) This is a common form with which to commence a letter. It literally means—*You are the one in authority* (కర్తలు) *to grant them, having caused, etc., etc.,* i.e., *It rests with you kindly to favour me with the news of your welfare.*

(24) This is a Sanscrit Slokam, meaning—*There are many obstacles to a good work.*

(25) As this is evident to yourself, I cannot write more, *i.e.*, to make it more evident.

(26) You must kindly tell Subbarayudu Garu that I asked much after him.

(27) A favourable letter in reply.

(28) The letter ది before ౧౨ stands for దివి, which means—*dated.*

(29) The feast of the ceremony of name-giving

(30) సాకీన్ A Hindustani word meaning *place of residence.*

(31) When you made a visit to our village in your ride.

(32) The expression సెలవు దయచేయుట is often used, as here, in the sense of *to say.*

(33) These words are in a parenthesis. *Having allotted him such a salary as your kindness suggests.*

(34) లేదా. Lit. *Is it not so?* This equals— *If not.*

(35) On the very day on which the house-warming took place.

(36) దయ చేయుట is often used in the sense of *visiting a place.* Lit. *Favouring a place.*

(37) The word ఆకు in this connection is commonly used in the singular.

(38) వక్కంటికి is a vulgarism for ఒకటికి or ఒకటింటికి, para. 238.

(39) *Lit.* I beg you will inform me, at what time if I come, I may visit you, *i.e.*, when I can visit you.

(40) All the words from నా పెనిమిటి...to...నెరవేరునా are connected by అని to తలపోసి. His wife knowing this (para. 496) reflected thus (అని)—My husband is spending money to no purpose. Although he spends it thus, will my mother-in-law's wish be accomplished?—But (para. 494) being afraid to speak to her husband, etc , etc.

(41) All the words from మీ రాజుగారు...to... ఆపివేయవలసినది are connected by అని to చెప్పగా. As she said thus—Your king, etc.

(42) All the words from మీ యేనుగకంటె . to...ఇస్తాను are connected by అని with బతిమాలినప్పటికి. Although he besought him thus—'I will buy and give you a better elephant than yours.'

(43) All the words from రేపటి దినము...to...రావద్దు are connected by అని to యుక్తులు చెప్పి. He told him a stratagem, namely, (అని *see* para. 619)—To-morrow put the door of the porch of your house ajar.

(44) Not only did he command that all the people should sleep in the day time and work at night, and that the police should patrol in the day time, but he also said—'we will punish those who do not do so.'

(45) అప్పుడు here equals వేళ. At the time of the second watch, *i.e.*, at mid-day.

(46) ఆగ్రహచిత్తురాలై *being angry-minded.* ఆగ్రహము *wrath*—చిత్తురాలు feminine form of చిత్తుడు. The neuter form is చిత్తము.

PART III

Chapter XIX

ON THE GRAMMATICAL DIALECT USED IN BOOKS.

697. The remaining portion of this book forms an INTRODUCTION to the study of the *grammatical* dialect It is intended to convey such information, in addition to that already given, as may enable the student to study a *Native Grammar*, and to read such books as the *Vikramarka Tales, Kásiyátra, Panchatantra, Nìtichandrika, Vémana, etc.*

698. Without such an introduction, the student would find much difficulty in reading a Native Grammar (which he ought in course of time to do), for all are written in highly grammatical language, and on a system different to that pursued in the present work But after reading this introduction, it is believed the student will be in a position to understand a Native Grammar; and he is strongly recommended to proceed to the study of *Chinniah Soory's Grammar, or P. Abboyi Naidu's Grammar*. The former since it is generally regarded as the best authority, and has been principally consulted in the preparation of this part of the present work. For this reason, reference is occasionally made to Chinniah Soory's Grammar, throughout the following pages, by the insertion of the letter *C. S.* The edition, to which reference is made, was published in 1858. The number which follows the initials, refers to the *page*.

699. A considerable portion of Chinniah Soory's Grammar (and of every Native Grammar) is taken up with an explanation of the various changes which Sanscrit words undergo, when introduced into Telugu. As this forms a distinct branch of study, it is entirely omitted in the present work, since it is very difficult, and not essential to enable the student to understand the grammatical dialect. Its omission, however, renders it necessary to state the rules in a manner very different from that pursued in a Native Grammar.

700. It may be here remarked, that the system pursued in all Native Grammars appears unnecessarily difficult and complicated, except for a person *previously acquainted with Sanscrit*. The reason of this is probably as follows :—

701. There can be no doubt that the language, which the Brahmans originally spoke, was *Sanscrit*, and that they wrote it in the *Nágari* character. On entering the Telugu country, they found a language

peculiar to the country, which was written in characters entirely different from *Nágari*, and which contained sounds which did not exist in Sanscrit.

702. The Brahmans soon commenced to learn and use Telugu, and in course of time, some of them composed Grammars of the language, in which the system of Sanscrit Grammar was applied to Telugu. These books were composed on the supposition that the reader had some knowledge of Sanscrit, and not only were all the *grammatical terms* borrowed from that language, but the Grammar itself was written in Sanscrit.

703. It is no doubt upon these older books, that the earliest Telugu Grammars now extant (as for instance *Nannaya Bhattu's*) were based. And upon these latter are based the *Modern* Grammars. Hence, when we carefully study one of them, we find that it in reality presupposes a knowledge of Sanscrit, that much of it is taken up with an explanation of the manner in which Sanscrit words are introduced into Telugu, that in many instances it appears unsuited to Telugu, and that it introduces distinctions and terms, which are unnecessary and needlessly confusing.

---

704. Upon opening a Telugu book written in the grammatical dialect, the student will find, that not only do the forms of the individual words differ very considerably from those used in common conversation, but that the words are so run into each other, and have their initial letters so altered, that the whole is rendered almost unintelligible. In order, therefore, to read a grammatically written book, it is necessary to know—

(1) The *grammatical forms* of the individual words.

(2) The complicated *rules*, according to which they are strung together in a sentence.

705 The former will be explained in this chapter, and the latter in the next chapter. But in reference to the *latter*, it is necessary here to remark, that the rules chiefly depend upon whether a word belongs to the class called ద్రుతప్రకృతికము, or not. By this term (which will be more fully explained hereafter) is meant a word which ends in ద్రుతము, *i.e.*, the letter న్. (Para. 43.) This letter often becomes ను or ని, but in this chapter all words belonging to this class are spelt with న్, in order to assist the student in remembering which they are. In the common dialect these words never use న్, but change it into ను or ని, or omit it.

I. On Orthography, సంజ్ఞాపరిచ్ఛేదము.

706. The consonants క, చ, ట, త, ప, are called పరుషములు, i.e., *Hard.*

The consonants గ, జ, డ, ద, బ, are called సరళములు, i.e., *Soft.*

The remaining consonants are called స్థిరములు, i.e., *Fixed.*

707. The division of the words of the Telugu language into తత్సమములు, తద్భవములు, దేశ్యములు, and గ్రామ్యములు, has been already explained in para. 93. తత్సమములు are sub-divided into సంస్కృతసమములు and ప్రాకృతసమములు, according as they are derived direct from *Sanscrit*, or from Sanscrit through the medium of one of the *Prakrits.* (C. S. 6.)

708. All words used in the Telugu language, except సంస్కృతసమములు, are called అచ్చ. (C. S. 50.)

709. The letters ఋ, ౠ, ఌ, ౡ, ః, జ, ఞ, శ, ష, and the aspirate letters, do not exist in అచ్చ, but have been introduced from *Sanscrit*, with the introduction of సంస్కృతసమములు. Hence every word which contains one of these letters, must belong to the latter class of words. (Para. 40.)

710. The letters ఎ, ఒ, ఱ, and ఁ, do not exist in *Sanscrit.* Hence every word in which one of them occurs, is అచ్చ. The letter ఁ may, however, occur in the Telugu termination, affixed to a సంస్కృతసమము; *as San.* రామః. *Tel.* రాముఁడు. (Paras. 44, 712.)

711. The letter ం, called నిండుసున్న, పూర్ణానుస్వారము, or పూర్ణబిందువు, has already been explained in para. 90

712. The letter ఁ, called అరసున్న, or అర్ధానుస్వారము, or అర్ధబిందువు, is only used in the *grammatical* dialect. The conditions under which it may be used in case of సంధి, etc., will be explaind in the next chapter. Theorėtically this letter has a nasal sound, but practically it is silent.

713. The letter ఁ is always inserted before final డు, of the first declension, and of any tense of a verb; as రాముఁడు, రాఁడు.

714. In అచ్చ words ం and ఁ never occur before a స్థిరము, hence when ం does thus occur, the word must be a సంస్కృతసమము; as హంస. (C.S.5.)

715. When preceded by a short vowel, ఁ may be changed into ం; as తమ్ముఁడు or తమ్ముండు, తొల్లిఁటి or తొల్లింటి, ఉండఁడు or ఉండండు.

716. The letters ఐ and ఔ can be changed into అయి and అవు, except in సంస్కృతసమములు; as అయిదు or ఐదు.

717. In para. 89 it is stated, that in సంస్కృతసమములు the letters చ and జ are always pronounced *ch* and *j*. When, however, nouns of this class ending in చి or జి change these letters in the plural into చు and జు, they take the sounds of *ts* and *dz*; as వీచి, వీచులు; వాజి, వాజులు. The word రాజు also takes the sound of *dz*.

II. On Postpositions.

718. The grammatical forms of వల్ల and నుంచి are వలనన్ and ఉండి. The following postpositions are used in books only— అఱున్, అఱుతన్ *with*, పొంటెన్ *on account of*, మైన్, మెయిన్ *with*, పట్టుఁడి *through*, పట్టి *through*, చేసి *from, by*.

719. The postpositions పట్టుఁడి, పట్టి, చేసి, ఉండి, and గుఱించి or గూర్చి, are always affixed to an *objective* case. All other postpositions are affixed to a *genitive* case. Those mentioned in para. 148 may also be affixed to a *dative* case. See also paras. 111 and 143.

720. A list of the postpositions in common use is given in paras. 143 and 148. With the exception of the postpositions యొక్క, కై, ఉండి, చేసి, పట్టి, పట్టుఁడి, కూర్చి or గుఱించి, and all those ending in ము, *viz.*, నిమిత్తము, పర్యంతము. కోసము or కోసరము, విషయము, మూలము, అర్థము, and ప్రకారము, all other postpositions end in ద్రుతము; (705); as కొఱకున్.

721. In Native Grammars there is no term answering to that of *postposition*; but the postpositions చేతన్ or చేన్, తోడన్ or తోన్, కొఱకున్, కై, వలనన్, కంటెన్, పట్టి, యొక్క, లోపలన్ or లోన్, అందున్, నన్ are

called *case affixes* (విభక్తులు), a term which will be explained hereafter. Many of the remaining postpositions are merely *cases of nouns*, and are treated as such in the grammatical dialect, *e.g.*, నిమిత్తము, మట్టునకుఁ, సమీపమునఁ. The remainder are regarded as *particles* (అవ్యయములు), *e.g.*, వలెఁ, ఒద్దఁ.

722. When అందుఁ is attached to a genitive ending in ు, or ృ, the letter న్, is inserted But if the noun be of the second declension, or a సంస్కృతసమము ending in వు, instead of inserting the letter న్, contraction may take place. When అందుఁ is attached to a singular genitive ending in any other vowel, the initial అ becomes య. In the plural either య or contraction may be used. Thus వనమునందుఁ or వనమందుఁ, వనములయందుఁ or వనములందుఁ; పామునందుఁ (not పామందుఁ); గురువునందుఁ or గురువందుఁ. (Compare para. 146.)

723. లోఁ or లోపలఁ has properly only the meaning of *amongst*, and hence ought to be affixed to the plural number only ; as ఈ కలములలో *amongst these pens* Sometimes, however, it is affixed to the singular in the sense of అందుఁ.

Paragraphs 145 and 149 hold good in the grammatical dialect.

III. On Nouns, విశేష్యములు or నామవాచకములు.

Paragraphs 96 to 111 hold good in the grammatical dialect.

724. All DATIVE cases end in ద్రుతము; as రామునికిఁ, గోడలకుఁ.

725. Before affixing కుఁ to form the dative, genitives ending in ు or ృ insert న; as వనమునకుఁ, పామునకుఁ, గురువునకుఁ, సవితృనకుఁ.

726. The OBJECTIVE case is always formed by affixing ఁ to the genitive. Hence all objective cases are ద్రుతప్రకృతికములు. Thus వనముఁ, గోడఁ, మగనిఁ, వనములఁ.

727. The VOCATIVE case (Para. 108) may have the final vowel *long* or *short* at pleasure. Thus రాముఁడ, or రాముఁడా, అక్క, or అక్కా, అక్కలార or అక్కలారా.

728. *A plural* vocative, when connected with a verb in the *second* person, may take the same form as the plural nominative.

729. సంస్కృతసమములు of the *first* declension, in all of which final డు of the nominative is preceded by ు, may form the vocative by dropping డు. After dropping డు, the preceding ు is changed into ˇ or ా; as రాముఁడ, రాముఁడా, రామ, రామా. If, however, the word has another form of the nominative ending in వు, *e.g.*, గురుఁడు or గురువు, then in the vocative, the preceding ు is merely lengthened; as గురుఁడ, గురుఁడా, (గురువ, గురువా) or గురూ. The reason of this is, that all crude Sanscrit nouns denoting *men*, which end in ు, take the affix డు or వు, when introduced into Telugu, whereas those ending in ˇ, take డు only.

730. All nouns of the FIRST DECLENSION in which final డు is preceded by ు, besides being declined in the regular manner (Para. 114), may also form the *genitive* by simply dropping final డు; as తమ్ముఁడు, *gen.* తమ్ము. Hence the *dative* and *objective* may be తమ్మునకుఁ and తమ్ముఁ. Hence also before a *postposition* either form of the genitive may be used, as తమ్ముచేతఁ or తమ్మునిచేతఁ. The forms mentioned in paragraphs 115 and 116 are not grammatical.

731. A few nouns of this declension form the *plural* by changing final డు of the nominative singular into ండ్రు; as *Sing.* కొండఁడు, *Pl.* కొండండ్రు.

732. Nouns ending in కాఁడు, as వేటకాఁడు. form the *Plural* in ండ్రు or లు; as వేఁటకాండ్రు or వేఁటకాలు. (Para. 98.)

733. సంస్కృతసమములు of this declension in which final డు is preceded by లు (*e.g.*, బాలుఁడు, అనుకూలుఁడు, దయాశీలుఁడు, దయాళుఁడు,) and a few అచ్ఛ words (*e.g.*, పగతుఁడు, అల్లుఁడు, బలియుఁడు,) form the plural by changing final డు into రు; as *Sing.* బాలుఁడు. *Pl.* బాలురు.

734. In the grammatical dialect there are a few words belonging to this declension of only *two* syllables. See para. 114. Thus ఱేఁడు. *Gen.* ఱేని. *Pl.* ఱేఁడులు or ఱేండ్లు.

735. In the SECOND DECLENSION (Para. 117) there are a few nouns which are not always *neuter*, for instance, మిత్రము means *a friend*. So in like manner శరణము, ప్రధానము, పాత్రము. (C. S. 34)

736. The word పెండ్లము (*Vulg.* పెండ్లాము.) is formed by adding అము to పెండ్లి, and in the grammatical dialect does not belong to the second, but to the *third* declension. (C. S. 90.)

737. All nouns of this declension, in which final ము is preceded by ా, may change this vowel into ˇ; as గోతాము or గోతము. (C. S. 131.)

All nouns of this declension are declined according to para. 117

738. Final ము in the singular nominative of this declension may be changed into మ్ము or ంబు. Nouns in which final ము is preceded by ా, must chang ా into ˇ before taking these forms These forms may be retained throughout all cases singular and plural, and before any post-position. Thus—

Sing.	N. & G.	వనము, వనమ్ము, or వనంబు.
	D.	వనమునకున్, వనమ్మునకున్, or వనంబునకున్.
Pl.	N.	వనములు, వనమ్ములు, or వనంబులు.
	D.	వనములకున్, వనమ్ములకున్, or వనంబులకున్.
Postpositions.		వనములయందున్, వనమ్ములయందున్, or వనంబులయందున్.

739. Nouns of this declension when affixing the postposition నన్ in the singular, and throughout the plural, sometimes drop ము, and lengthen the preceding vowel. Thus పుస్తకానన్, పుస్తకాలు. Para. 119.

740. The words చుట్టము and మీసము, besides the ordinary forms of the *plural*, also use the forms చుట్టలు and మీసలు.

Nouns of the THIRD DECLENSION are declined according to paras. 123—125.

741. The following rules in reference to the formation of the *plural* number, apply to all nouns of the THIRD DECLENSION and to all IRREGULAR NOUNS. Compare Para. 128.

742. All nouns ending in టి, టు, డి, or డు, in which ఁ or ం precedes these letters, form the PLURAL by adding లు, or by changing these letters, together with the preceding ఁ or ం into ంట్లు and ండ్లు respectively. Thus—*Sing* అనఁటి. *Pl.* అనఁటులు or అనంట్లు. *Sing.* గోఁటు. *Pl.* గోఁటులు గోంట్లు. *Sing.* కాఁడి. *Pl.* కాఁడులు or కాండ్లు. *Sing.* ఏఁడు. *Pl.* ఏఁడులు or ఏండ్లు. *Sing.* గుండు. *Pl.* గుండులు or గుండ్లు. (Para. 128. d.)

743. With the exception of the nouns included in the last paragraph, all nouns ending in డి, డు, రు, or లు, and all nouns of more than two syllables ending in లి or రి, form the PLURAL by adding లు. After లు has been added, the letter preceding it may be changed into ళు, or the two letters may be contracted into ళ్లు. Thus—*Sing.* పాడి. *Pl.* పాడులు, పాళులు, or పాళ్లు. *Sing.* త్రాడు. *Pl.* త్రాడులు, త్రాళులు, or త్రాళ్లు. *Sing.* ఊరు. *Pl.* ఊరులు, ఊళులు, or ఊళ్లు. *Sing.* కాలు. *Pl.* కాలులు, కాళులు, or కాళ్లు. *Sing.* కొడవలి. *Pl.* కొడవలులు, కొడవళులు, or కొడవళ్లు. (Para. 128. b.)

744. Nouns of more than two syllables ending in లి may also form the PLURAL by changing final లి into ండులు or ండ్లు; as కొడవండులు, or కొడవండ్లు. The forms కొడవండ్లులు and కొడవళ్లులు are also allowable.

745. Nouns ending in టి or టు, not preceded by ం or ఁ, or in ట్టి, ట్టు, డ్డి, or డ్డు, form the PLURAL by adding లు, or by changing these letters into ట్లు and డ్లు respectively. Thus—*Sing.* కోటి. *Pl* కోటులు or కోట్లు. *Sing.* చెట్టు. *Pl.* చెట్టులు or చెట్లు. (Para. 128.)

746. Nouns ending in ల్లు form the PLURAL as follows—*Sing.* ఇల్లు. *Pl.* ఇల్లులు, ఇండులు, or ఇండ్లు. (Para. 128.)

747. Nouns ending in న్ను form the PLURAL regularly; as *Sing.* కన్ను. *Pl.* కన్నులు. (Paras. 128, 135.)

748 In the singular, instead of కొలను, the form కొలఁకు may be used; but in the PLURAL కొలఁకులు only is used. In the same manner are declined కలను, కెలను, కొఱను, గవను, నెఱను, వరను, వలను, మ్రాను. (Para. 138.)

749. The nouns రేను and గోను use the forms రేఁగు and గోఁగు in the singular at pleasure. In the PLURAL the forms రేఁగులు and గోఁగులు only are used.

750. The nouns mentioned in para 139 are declined grammatically in the following manner—*Sing. Nom.* అఱ్ఱు. *Gen.* అఱితి. *Pl.* అఱ్ఱులు.

751. The following PLURALS are peculiar. *Sing* పెండిలి or పెండ్లి. *Pl.* పెండ్లిండ్లు. *Sing.* రాశి. *Pl.* రాసులు. *Sing.* చెయువు. *Pl* చెయువులు or చెయువుఱు. *Sing.* కూఁతురు. (*Gen,* కూఁతు.) *Pl* కూఁతులు. *Sing.* జాము. *Pl.* జాములు or జాలు. *Sing.* రేయి. (*Gen.* రేయిటి or రేయింటి.) *Pl.* రేలు. *Sing* వ్రాయి. (*Gen.* వ్రాయి.) *Pl.* వ్రాలు. *Sing* ఆవు. *Pl.* ఆవులు or ఆలు. *Sing.* ఱాయి. (*Gen.* ఱాతి.) *Pl.* ఱాలు. *Sing.* చేను. *Pl* చేలు. *Sing.* పేను. *Pl.* పేలు. *Sing.* మ్రాను. *Pl.* మ్రాలు. See also para. 128

All nouns not included in the above rules, form the PLURAL nominative by adding లు to the nominative singular.

752. In the formation of the PLURAL, the rules given about ి in para. 128. i. & k. are strictly observed in the grammatical dialect.

753. The singular *genitives* of IRREGULAR NOUNS are termed ఔపవిభక్తికములు, and are the same in the grammatical, as in the common dialect. See paras. 129 to 141.

